www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

12.01.2025

## గ్రామాల్లో సంక్రాంతి సందడి

- ఖాళీ అవుతున్న భాగ్యనగరం
- హైదరాబాద్-విజయవాడ, కర్నూలు హైవేలపై వాహనాల రద్దీ
- పంతంగి, కీసర టోల్ గేట్ల దగ్గర బారులుదీరిన వాహనాలు
- కిలో మీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్
- విమాన టికెట్ల ధరలకు రెక్కలు
- ప్రైవేట్ ట్రావెల్స్ అడ్డుగోలు దోపిడీ

2లో




# పల్లెకు పోదాం

# ఛలో.. ఛలో

## పల్లెబాట పట్టిన పట్నం..

## ఉమ్మడి ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ మాటేమిటి?

- ఏళ్లుగా నలుగుతున్న ప్రతిపాదన
- గత పాలకుల రాజకీయ జోక్యం ఫలితం




3లో

## వడ్డెరల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



4లో

ఘనంగా వడ్డెర ఓబన్న 218 జయంతి వేడుకలు

నివాళులర్పించిన మాధవరెడ్డి

## ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు

ఎస్పీ జానకి షర్మిల

4లో





# పల్లెకు పోదాం ఛలో.. ఛలో



**కలంజ్యోతి, హైదరాబాద్ :**
పట్నం పల్లెబాట పట్టింది. సంక్రాంతికి మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో విద్యా, వ్యాపారం, ఉద్యోగ రిత్యా హైదరాబాద్ లో ఉంటున్న ఏపీ ప్రజలు తమ కుటుంబాలతో కలిసి తమ స్వస్థలాలకు పయనమవుతున్నారు. పాఠశాలలకు వరుసగా సెలవులు రావడంతో సొంతూళ్లుకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా మారాయి. స్టేషన్లలో ప్లాట్ ఫామ్ పైకి వచ్చిన రైళ్లు, బస్సులు నిమిషాల వ్యవధిలో నిండిపోతున్నాయి. ఇప్పటికే టీజీ ఆర్టీసీ 6432 స్పెషల్ బస్సులను నడుపుతున్నది. వాటిలో తెలంగాణ జిల్లాలకు 1600 బస్సులు, మిగినవి ఏపీ సహా బెంగుళూరు తదితర ప్రాంతాలకు నడుపుతున్నది. ఇటు దక్షిణ మధ్య రైల్వే అధికారులు 366 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు జనాలతో నిండిపోగా, కొత్తగా ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి ఏపీలోని నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాలకు ప్రత్యేకంగా 59 రైళ్లను నడుపుతున్నారు. కాగా, బెర్హంపూర్, జైపూర్, గోరఖ్ పూర్, కటక్, మదురై వంటి ప్రాంతాలకు అదనపు రైళ్ళు నడుస్తున్నాయి. ప్రత్యేక రైళ్ల సర్వీసులలో రిజర్వుడు, అన్ రిజర్వుడు కోచ్ ల మిశ్రమ కూర్పుతో ప్రయాణికులకు సేవలందిస్తున్నారు. ప్రత్యేక ఆర్టీసీ బస్సులు, రైళ్లు కాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనంగా నడుస్తున్నాయి. గత రెండు రోజులుగా హైదరాబాద్ విజయవాడ హైవే, రాయలసీమ జిల్లాలకు వెళ్లే బెంగుళూరు జాతీయ రహదార్లపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. అలాగే హైదరాబాద్ నుంచి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రహదార్లలోనూ వివరీతమైన రద్దీ కనిపిస్తున్నది. సాధారణ రోజుల్లో 35 వేల నుంచి 40 వేల వాహనాలు వెళ్తాయని, అయితే సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నుంచి లక్షకు పైగా వాహనాలు బయటకు వెళ్లాయని టోల్ అధికారులు తెలిపారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నాలుగు సెకండ్లలో ఒక వాహనం చొప్పున టోల్ ప్లాజా నుంచి వెళ్తుందని, నిమిషానికి 300 వాహనాలు విజయవాడ వైపు వెళ్తున్నట్లు టోల్ సిబ్బంది తెలిపారు. హైవే పై ప్రతి 30 కిలోమీటర్ల కు ఒక క్రేన్, అంబులెన్స్, టోయింగ్ వెహికిల్ అందుబాటులో ఉంచినట్లు నేషనల్ హైవే అథారిటీ అధికారులు తెలిపారు.



### ప్రైవేట్ ట్రావెల్స్ అడ్డుగోలు దోపిడీ

సంక్రాంతి పండగ రద్దీని ట్రావెల్స్ ఏజెన్సీలు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. సాధారణ టికెట్ ధర కంటే మూడింతలు, నాలుగింతలు వసూలు చేస్తూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఛార్జీలకు.. ఇప్పుడున్న ఛార్జీలకు ఏ మాత్రం పొంతన కుదరడం లేదు. కుటుంబం మొత్తం ప్రయాణించడానికి సరిపోయే ఖర్చు.. కేవలం ఒక్కరి ప్రయాణానికి కూడా చాలని పరిస్థితి నెలకొంది. సాధారణ రోజులతో పోలిస్తే.. ప్రత్యేక సర్వీసుల పేరిట 50 శాతం ఛార్జీలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రైవేట్ ట్రావెల్స్ ను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు నిండా మునుగుతున్నారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖ పట్నానికి వెళ్లే ఏపీ స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.4 వేలు ఉండేది. ఇప్పుడు రూ.6 వేలకు పైగా ఉంది. అలాగే సాధారణ రోజుల్లో ఏసీ సీటర్ బస్సుల్లో గరిష్టంగా రూ.1849 వసూలు చేసేవారు. కానీ ఇప్పుడు రూ.5500 ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అదే వోల్వో బస్సు అయితే రూ.7 వేలు చెల్లించాల్సిన పరిస్థితి. హైదరాబాద్ నుంచి విజయవాడకు వోల్వో బస్సు ప్రయాణానికి రూ. 4 వేలు చెల్లించాల్సి వస్తున్నది







# అభివృద్ధి పనులు ప్రారంభం


**కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సుభాష్ నగర్ డివి జన్ పరిధిలోని కృషికాలనీ సాయిబాబానగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రూ.10 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ క్రమంలో హాల్ నిర్మాణ పనులను శనివారం కొలన్ హన్మంత్ రెడ్డి పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీంటిని అమలు చేస్తున్నదన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. అనంతరం కృషి కాలనీ సభ్యులు కొలన్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ది రాములు, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

**కలంజ్యోతి, మల్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తెలంగాణ లోకాయుక్త జస్టిస్ చింతపల్లి వెంకట రాములు, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ, సిరిసిల్ల అడిషనల్ కలెక్టర్ కిమ్యానాయక్ లు అంజన్నను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు వారిని సత్కరించగా, ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.






# ఉమ్మడి ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ మాటేమిటి?

### ఏళ్లుగా నలుగుతున్న ప్రతిపాదన

### గత పాలకుల రాజకీయ జోక్యం ఫలితం

**కలంజ్యోతి, నిర్మల్ :**

చదువులతల్లి జ్ఞాన సరస్వతిదేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా పరిశీలనలో ఉన్న యూనివర్సిటీ ఏర్పాటు మంజూరయ్యే దశలో రాజకీయ జోక్యంతో వెనక్కి పోయింది. గత రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లలో ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్యావకాశాలు బలోపేతం చేయక పోగా ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. శ్యామ్ పిట్రోడా నేతృత్వంలో గతంలో ఏర్పాటు చేసిన జాతీయ విజ్ఞాన కమిషన్ నివేదిక ప్రకారం ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించారు. ఇందువల్ల ఉన్నత విద్యాప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వానికి సూచించింది. అప్పటి ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టాయి. కానీ నూతన రాష్ట్ర ఆవిర్భావానంతరం గత ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరించింది.

ప్రస్తుతం ఉన్న యూనివర్సిటీల్లో నియామకాలు గత పదేళ్లుగా నిలిచిపోయాయి. సగానికి పైగా ఖాళీలు, అరకొర నిధులతో నెట్టుకొస్తున్నారు. దీనికితోడు కొత్తగా జిల్లాకో రాష్ట్ర విశ్వవిద్యాలయం ఏర్పాటును పక్కనపెట్టి, ప్రైవేటుకు గేట్లు తెరవటంతో ఉన్నతవిద్య భారంగా మారింది. ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఏర్పాటు ఇక లేనట్టే.

**మంజూరైన నిధులు వెనక్కి**

ఒక విశ్వవిద్యాలయం పరిధిలో 200లకు మించి కళాశాలలుంటే, అన్నిరకాలుగా అనువైన ప్రాంతాల్లో కొత్తగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్రం సూచించింది. ఇందుకోసం యూజీసీ 'రూసా' పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని వెల్లడించింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో నిర్మల్ లోని విశ్వవిద్యాలయ పీజీ కళాశాలను యూనివర్శిటీగా ఉన్నతీకరించేందుకు అవకాశముందని భావించారు. ఈ మేరకు 2009 లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించింది. 2013 లో రూసా పథకం కింద రూ.55 కోట్ల నిధులను సైతం కేటాయించారు. రాష్ట్ర విభజన అనంతర పరిణామాలతో ఈ ప్రతిపాదన మార్చేందుకు నేతలు యత్నించారు. ఆ సమయంలో మంత్రిగా ఉన్న జోగు రామన్న జోక్యంతో ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్వవిద్యాలయ ఏర్పాటుకి నిర్ణయించడం, కేంద్రం అంగీకరించకపోవడంతో రూసా నిధులు వెనక్కు మళ్లటంతో ప్రక్రియ నిలిచిపోయింది. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ఉట్నూరు కేంద్రంగా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించి సర్వే కూడా చేసింది. రాజకీయ జోక్యం పెరిగి దీన్ని ఉమ్మడి వరంగల్ కు తరలించారు. పీజీ కళాశాలను యూనివర్సిటీగా ఉన్నతీకరణ చేస్తారనే నేతల అవగాహనలేమి తో రాష్ట్రానికి మంజూరైన యూనివర్సిటీలు, నిధులు వెనక్కి వెళ్లిపోయాయి.

**'పరిధి' మారేదెన్నడు?**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తొలుత ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో ఉండేది. ఆ తర్వాత వరంగల్ లో కాకతీయ విశ్వవిద్యాలయానికి దీన్ని అనుసంధానం చేశారు. అయితే దూరాభారం, వ్యయప్రయాసల కారణంగా విద్యార్థులు ఆదిలాబాదును తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో చేర్చాలని కోరారు. గతంలో ఓసారి తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోకి తెచ్చినా మంచిర్యాల వాసులు వ్యతిరేకించారు. రాజకీయంగా ఒత్తిడి పెరగడం తో మూడునెలల అనంతరం తిరిగి కాకతీయ పరిధిలోకి చేర్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థుల గోడు పట్టించుకోకుండా జిల్లాను వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలోకి మారుస్తూ ఆదాయ వనరుగా భావిస్తున్నారు. ఇక్కడ మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నా విశ్వవిద్యాలయాల్లోని ప్రాంతీయ భేదాల కారణంగా జిల్లావాసులకు ఉద్యోగావకాశాలు దక్కడం లేదు.



## పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**కలంజ్యోతి, నిర్మల్ :**

సంక్రాంతి పండగను పురస్కరించుకుని పిఓడబ్ల్యు, టియుసిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కబడ్డి, ముగ్గులు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్ లో రవీనా, అర్చన, లకు ఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఎస్ గంగన్నలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఆటలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. అయినా మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా మాత్రమే చూస్తున్నారని, మహిళలకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ప్రతిభకు తగిన గుర్తింపు దక్కాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగామణి గోదావరి,అనసూయ, సునంద, జమున, గంగవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

### లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**కలంజ్యోతి, నర్సాపూర్ :**

నర్సాపూర్ నియోజకవర్గంలోని శివంపేట మండలంలోని కొంతంపల్లి గ్రామానికి చెందిన అంజమ్మ, వెల్దుర్తి మండలంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే సునీతరెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్థిక స్థితిగతులు బాగా లేక వైద్యం చేయించుకునే స్తోమత లేక అనేకమంది అప్పులు చేసి ఇబ్బందుల పాలుఅవుతున్నారన్నారు. అలాంటి వారికి సీఎంఆర్ చెక్కులు భరోసా ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, వెల్దుర్తి మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాయిముద్దీన్ పాల్గొన్నారు.



# వడ్డెరల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**కలంజ్యోతి, చెన్నారావుపేట :**

స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓబన్న ఆశయసాధనకు, వడ్డెర కులస్తులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ హక్కులను కల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం ఓబన్న 218 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడారు. వడ్డెరలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో అధిక ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరెడ్డి వడ్డెరలకు అన్నిరంగాల్లో సముచిత న్యాయం చేయగలరని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సంపేట 15వ వార్డు కౌన్సిలర్ ఓర్సు అంజలిఅశోక్, ఓర్సు సాంబయ్య, ధారంగుల కొమరయ్య, ఓర్సు నాగరాజు, ఓర్సు మల్లయ్య, ఓర్సు విష్ణు, శివరాత్రి నాగరాజు, ఓర్సు వెంకన్న, ఓర్సు ముత్తయ్య, ఓర్సు ఇద్దయా, సంపంగి సాయిలు, ఆలకుంట మురళి, సంపంగి రాజు, రాపోలు వెంకటస్వామి, రాపోలు బాబు, రాపోలు లీల, ఓర్చు స్వరూప, ఓర్సు సారమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీజేపీ మల్యాల

## మండల అధ్యక్షుడిగా మల్లేశం

కలంజ్యోతి, మల్యాల : మల్యాల మండల బిజెపి అధ్యక్షుడిగా గాజుల మల్లేశంను ఎన్నికల అధికారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్ష పదవికి ముగ్గురు నాయకులు పోటీ పడగా, బూత్ కమిటీల అభిప్రాయ సేకరణతో అధిష్టానం తనకు అవకాశం కల్పించినట్లు మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు

## ఎస్పీ జానకి షర్మిల

**కలంజ్యోతి, నిర్మల్ :**



పెరుగుతున్న వాహనాలు, జనాభా నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. పట్టణంలోని ప్రధాన జనసమ్మర్ధ ప్రాంతాల్లో ప్రధానంగా బస్ స్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మయూర్ హోటల్ ప్రాంతాలను ఆమె శనివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించటానికి తగు చర్యలు చేపడతామని అన్నారు.

రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డుకి ఇరువైపు లా ఉండే తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు రోడ్ల పైకి రావటం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. చిరు వ్యాపారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఒక నెల వ్యవధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేస్తామన్నారు. బస్టాండ్ సమీపంలో ఆటోలు ఆపకుండా చూడాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లకు ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగించేందుకు యజమానులతో మాట్లాడి తగు తక్షణ చర్యలు చేపట్టాలని ఏఎస్పీ కి సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాలను గుర్తించి నియత్రణ మార్గాలు అన్వేషించాలని సూచించారు. బస్ స్టాండ్ సమీపంలో తారసపడ్డ మహిళ ఆటో డ్రైవర్ ను ఎస్పి అక్కున చేర్చుకుని ఆప్యాయంగా పలకరించారు. ట్రాఫిక్ ఇబ్బందుల గూర్చి కనుక్కున్నారు. ఎస్పీ వెంట ఏఎస్పి రాజేష్ మీనా, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్పస్వామి ఇరుముడి

## కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ సభ్యుడు పెండం రామానంద్

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** నర్సంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగారావు, యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సనాతన ధర్మ చాలా గొప్పదన్నారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, దుగ్గొండి మండల యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, బండారి ప్రకాష్, మైదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎంపీఎల్ సీజన్ టు క్రికెట్ టోర్నీ ప్రారంభం



**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలోని క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఎంఎంపీఎల్ సీజన్ -2 క్రికెట్ టోర్నీ ప్రారంభం అయింది. మల్యాలకు చెందిన ఒడ్డేపల్లి శశాంక్ క్రికెట్ టోర్నీ ఏర్పాటు చేయగా, మొత్తం 8 జట్లు టోర్నీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు దారం ఆదిరెడ్డి, మిట్టపల్లి సుదర్శన్, బోట్ల ప్రసాద్, బద్దం తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆ నొప్పుల నుంచి కోలుకోవడంలో

# చాలా ఫన్ ఉంది

జీవితంలో ఆటుపోట్లు, అనారోగ్య సమస్యలను సైతం తట్టుకుని నిలబడ్డ సమంతను ఐరన్ లేడీ అనడంలో అతిశయోక్తి లేదు. తాజాగా ఆమె చికున్ గున్యా బారిన పడ్డారు. ఈ విషయం గురించి ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. చికున్ గున్యా కారణంగా వచ్చిన కీళ్ల నొప్పుల నుంచి కోలుకోవడంలో కూడా చాలా ఫన్ ఉందని ఆమె అన్నారు. దీనికి బాధతో కూడిన ఎమోజీని జత చేశారు. దీంతో, చికున్ గున్యా నుంచి త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆమె అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే... సమంత ‘మా ఇంటి బంగారం’ అనే సినిమాను ఇటీవల ప్రకటించారు. దీనికి తోడు రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'రక్త్ బ్రహ్మాండ్' వెబ్ సిరీస్ లో నటించబోతున్నారు. ఇందులో భారీ యాక్షన్ సీన్స్ ఉన్నట్టు సమాచారం.